


వాహన కొనుగోలు దారులకు దసరా బొనాంజా



అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 2 సంచిక -159 మంగళవారం 9 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -6 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# క్యాన్సర్ కు వ్యాక్సిన్

## వైద్య రంగంలో సంచలనం.. క్యాన్సర్‌ను ఎదుర్కొనే టీకాను అభివృద్ధి చేసిన రష్యా

**ఎంఆర్ఎన్ఏ టెక్నాలజీ ఆధారంగా**

**'ఎంటర్‌మిక్స్' టీకా తయారీ**

**క్యాన్సర్ కణితుల పెరుగుదలను 80 శాతం వరకు తగ్గించినట్టు వెల్లడి**

**తొలుత పెద్దప్రేగు క్యాన్సర్‌పై ప్రధానంగా దృష్టి**

**మెదడు, చర్మ క్యాన్సర్లకు కూడా టీకాలపై పరిశోధనలు**

న్యూఢిల్లీ,.: **సెప్టెంబర్ 8(జర్నలిస్ట్ వార్త):** ప్రాణాంతక క్యాన్సర్ మహమ్మారి చికిత్సలో సరికొత్త ఆశలు రేకెత్తిస్తూ రష్యా శాస్త్రవేత్తలు కీలక ముందడుగు వేశారు. క్యాన్సర్‌ను ఎదుర్కొనేందుకు ఒక సరికొత్త వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేశామని, అది ప్రస్తుతం వాడుకకు సిద్ధంగా ఉందని ప్రకటించారు. రష్యాకు చెందిన ఫెడరల్ మెడికల్ అండ్ బయోలాజికల్ ఏజెన్సీ (ఎఫ్ఎంబీఏ) ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించింది. మిగతాది 2లో...




# నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక పోలింగ్



**ఎన్‌డిఎ అభ్యర్థిగా రాధాకృష్ణన్..**

**ఇండి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డి**

**ఉదయం పది గంటలకు పోలింగ్ ప్రారంభం**

**సాయంత్రం 5 వరకు జరుగనున్న పోలింగ్**

**సాయంత్రి 6 నుంచి ఓట్ల లెక్కింపు..వెంటనే ఫలితం ప్రకటన**

న్యూఢిల్లీ,: **సెప్టెంబర్ 8(జర్నలిస్ట్ వార్త):** జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవికి మంగళవారం ఎన్నిక జరుగనుంది. ఈ మేరకు ఉప ఎన్నికకు సర్వం సిద్ధమైంది. పార్లమెంటు ఉభయసభల సభ్యులుగా ఉన్నవారు మంగళవారం జరిగే ఎన్నికలో ఓటేస్తారు..మిగతాది 2లో...

# కాళేశ్వరం నీరు వాడుకుంటూ బద్నాం చేస్తారా?

**పార్టీ నిర్ణయంమేరకే కవిత సస్పెన్షన్**

**అందరితో చర్చించిన తరవాతే కెసిఆర్ నిర్ణయం**

**మీడియా సమావేశంలో కెటిఆర్ విమర్శలు**




హైదరాబాద్,: **సెప్టెంబర్ 8(జర్నలిస్ట్ వార్త):**మాజీ ఎమ్మెల్సీ కవితను పార్టీ బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం పార్టీ అధినేత కెసిఆర్ నిర్ణయమని వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. అందరితోఓ చర్చించి తీసుకున్న నిర్ణయమని అన్నారు. సస్పెన్షన్ చేసిన తర్వాత కవిత తన ఎమ్మెల్సీ పదవికి, పార్టీ ప్రధాన సభ్యత్వానికి కూడా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. .మిగతాది 2లో...

# గోదావరితో హైదరాబాద్ నీటి గోస తీరుస్తాం

## గోదావరి తాగునీటి సరఫరా పథకం శంకుస్థాపనలో సిఎం రేవంత్




**ఎల్లంపల్లి శ్రీపాద నుంచి నీటిని తరలిస్తాం**

**ఇది కాళేశ్వరం ప్రాజెక్టులో భాగం కానేకాదు**

**మూసీ ప్రక్షాళనన చేపట్టి తీరుతాం**

**మూసీ ప్రక్షాళనతో నల్లగొండకు ఊపిరి**

**తుమ్ముడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్లను నిర్మిస్తాం**

హైదరాబాద్,: **సెప్టెంబర్ 8(జర్నలిస్ట్ వార్త):** హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీర్చడానికే గోదావరి తాగునీటి పథకం తీసుకొచ్చినట్లు- సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వరద నియంత్రణ కోసమే ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాలను నిర్మించారని అన్నారు. తాగునీటి సమస్యలు పరిష్కరించడానికే పీజేఆర్ పోరాటాలు చేశారని గుర్తు చేశారు. మూసీ పునరుజ్జీవంలో భాగంగా.. ఉస్మాన్‌సాగర్ వద్ద చేపట్టిన గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, 3 ప్రాజెక్టు పనులకు సీఎం శంకుస్థాపన చేశారు..మిగతాది 2లో...

# నేపాల్‌లో రణరంగం..

**సోషల్ మీడియాపై నిషేధంతో**

**హింస, 9 మంది మృతి**



# బీజేపీ నూతన కమిటీ

**ముగ్గురు ప్రధాన కార్యదర్శులు, 8 మంది రాష్ట్ర ఉపాధ్యక్షులతో కమిటీ ఏర్పాటు**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా గౌతంరావు, వీరేందర్ గౌడ్, వేముల అశోక్**

**ఉపాధ్యక్షులుగా బూర నర్సయ్య గౌడ్, కాసం వెంకటేశ్వర్లు**

బీజేపీ అధిష్ఠానం తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీని ప్రకటించింది. ఈ కమిటీలో ముగ్గురు ప్రధాన కార్యదర్శులు, ఎనిమిది మంది రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉంటారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా గౌతంరావు, తూళ్ల వీరేందర్ గౌడ్, వేముల అశోక్‌లను నియమిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు..మిగతా2లో...



# తలసరి ఆదాయంలో తెలంగాణ ఫస్ట్

**వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో ముందంజ**

**బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటీ సిఎం భట్టి**




హైదరాబాద్ : **సెప్టెంబర్ 8(జర్నలిస్ట్ వార్త):**తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ అని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో తెలంగాణ తొలి స్థానంలో ఉందని చెప్పారు. కర్ణాటక, హరియాణాను అధిగమించి తెలంగాణ రికార్డు సాధించిందని పేర్కొన్నారు. వార్షిక రుణ ప్రణాళికలో రాష్ట్రం మొదటి క్వార్టర్‌లోనే 33.64 శాతం సాధించింది. ఇందిరమ్మ ఇళ్లకు, స్వయం ఉపాధి పథకాలకు రుణాలు ఇవ్వాలి. వ్యవసాయ అనుబంధ రంగాలకు విరివిగా రుణాలు ఇవ్వండి. ఆస్తుల తాకట్టు-, ఫిక్స్‌డ్ డిపాజిట్ల పేరుతో రైతులను ఒత్తిడి చేయవద్దన్నారు. వ్యవసాయ రంగాన్ని ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా భావిస్తున్నాం. అన్నదాతల పక్షాన రుణమాఫీ, రైతుభరోసా పేరిట బ్యాంకులకు రుణాలు జమ చేశాం. రూ.30 వేల కోట్లు- రైతుల పక్షాన బ్యాంకులకు రాష్ట్రప్రభుత్వం జమ చేసింది. బ్యాంకింగ్ రికవరీ చరిత్రలో ఇది ఒక రికార్డు అని భట్టి విక్రమార్క తెలిపారు.

# బీజేపీకి చాన్స్ ఇవ్వొద్దు

**పార్టీని మూడు క్యాటగిరీలుగా అభివృద్ధి చేయాలి**

**బీసీ రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలకు పోవాలి**

**కామారెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలి**

**టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో నిర్ణయం**

**హైదరాబాద: సెప్టెంబర్ 8(జర్నలిస్ట్ వార్త):** బీఆర్ఎస్ పార్టీలో నెలకొన్న సంక్షోభాన్ని తమకు అనుకూలంగా మల్చుకునేందుకు బీజేపీ చేస్తున్న ప్రయత్నాన్ని అడ్డుకోవాలని టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో నిర్ణయించింది. ఇతర పార్టీలకు చెందిన నాయకులను ఘర్ వాపసీ పేరిట కాంగ్రెస్‌లో చేర్చుకోవాలనీ, బీఆర్ఎస్ నుంచి వచ్చే విషయంలో మరింత స్పీడ్‌గా వ్యవహరించాలని సూచించింది. రాజకీయ పరిణామాలు మారుతున్న నేపథ్యంలో .మిగతాది 2లో...



## సిఎం రేవంత్‌పై పరువునష్టం కేసు

# బిజెపి పిటిషన్‌ను డిస్మిస్ చేసిన సుప్రీం

న్యూఢిల్లీ: **సెప్టెంబర్ 8(జర్నలిస్ట్ వార్త):**
: సిఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా దాఖలైన పరువునష్టం దావా కేసును సుప్రీంకోర్టు కొట్టివేసింది. తెలంగాణ భాజపా దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారంటూ రేవంత్‌రెడ్డి ప్రచారం చేయడంపై భాజపా పిటిషన్ దాఖలు చేసింది. గత నెలలో ఇదే విషయమై ఆ పార్టీ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఈ ఉత్తర్వులను భాజపా సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. తాజాగా వాదనలు విన్న సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. రాజకీయపరమైన అంశాల్లో జోక్యం చేసుకోబోమని తేల్చి చెప్పింది. రాజకీయ నాయకులకు సున్నితమైన మనసు ఉండకూడదని పేర్కొంది. కోర్టులను రాజకీయ యుద్ధ క్షేత్రాలుగా మార్చవద్దని వ్యాఖ్యానించింది.

# క్యాన్సర్ కు వ్యాక్సిన్

(మొదటి పేజి తరువాయి)

'ఎంటర్‌మిక్స్' అని పేరు పెట్టిన ఈ వ్యాక్సిన్‌పై ఏళ్ల తరబడి పరిశోధనలు నిర్వహించినట్టు ఎఫ్ఎంబీఏ అధిపతి వెరోనికా స్కోవ్ర్ట్సోవా తెలిపారు. మూడేళ్ల పాటు జరిపిన ప్రీ–క్లినికల్ ప్రయోగాల్లో ఈ టీకా అద్భుతమైన ఫలితాలను ఇచ్చినట్టు ఆమె వివరించారు. ఈ వ్యాక్సిన్ అత్యంత సురక్షితమని, ఎంతో సమర్థవంతంగా పనిచేసిందని చెప్పారు. కొన్ని రకాల క్యాన్సర్లలో కణితుల పెరుగుదలను 60 శాతం నుంచి 80 శాతం వరకు తగ్గించిందని, ప్రయోగాలకు గురైన జీవుల మనుగడ రేటు కూడా గణనీయంగా మెరుగుపడిందని ఆమె పేర్కొన్నారు.కరోనా మహమ్మారి సమయంలో కొన్ని వ్యాక్సిన్లలో ఉపయోగించిన ఎంఆర్ఎన్ఏ టెక్నాలజీనే ఈ క్యాన్సర్ టీకాలోనూ వినియోగించడం గమనార్హం. ఈ టెక్నాలజీ ద్వారా శరీరంలోని కణాలకు క్యాన్సర్ కణాలపై దాడి చేసేలా రోగనిరోధక వ్యవస్థను ప్రేరేపించే ప్రోటీన్లను తయారు చేసేలా శిక్షణ ఇస్తారు. ప్రస్తుతం ఈ వ్యాక్సిన్‌ను తొలుత పెద్దప్రేగు క్యాన్సర్ చికిత్స కోసం అందుబాటులోకి తీసుకురానున్నారు. దీనితో పాటు వేగంగా వ్యాపించే మెదడు క్యాన్సర్ (గ్లయోబ్లాస్టోమా), కంటి క్యాన్సర్ సహా కొన్ని రకాల చర్మ క్యాన్సర్లకు (మెలనోమా) కూడా వ్యాక్సిన్లను అభివృద్ధి చేసే పనులు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు.

# కాళేశ్వరం నీరు వాడుకుంటూ బద్నాం చేస్తారా?

(మొదటి పేజి తరువాయి)

మాజీ ఎమ్మెల్సీ కవితను పార్టీ బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం పార్టీ అధినేత కెసిఆర్ నిర్ణయమని వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. అందరితోఓ చర్చించి తీసుకున్న నిర్ణయమని అన్నారు. సస్పెన్షన్ చేసిన తర్వాత కవిత తన ఎమ్మెల్సీ పదవికి, పార్టీ ప్రధాన సభ్యత్వానికి కూడా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయంపై కవిత సోదరుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తొలిసారిగా స్పందించారు. తెలంగాణ భవన్‌లో కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. పార్టీలో చర్చించిన తర్వాతే పార్టీ అధినేత కెసిఆర్ ఆ నిర్ణయం తీసుకున్నారని కెటిఆర్ స్పష్టం చేశారు. పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత కవిత ప్రెస్‌మీట్ పెట్టి హరీశ్‌రావు, సంతోష్‌లను టార్గెట్ చేస్తూ.. ఆరోపణలు చేశారు. హరీశ్, సంతోష్‌లు పక్కన ఉంటారు కానీ తెలంగాణ గురించి, కెటిఆర్ గురించి ఆలోచించే వ్యక్తులు కాదని కెటిఆర్‌కు సూచించారు. వాళ్లను పక్కనపెడితే పార్టీ బతుకుతుందని, తన తండ్రి పేరు నిలబడుతుందని ఆమె అన్నారు. అయితే తాజాగా తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో కెటిఆర్‌ను కవిత గురించి ప్రశ్నించారు. దీనికి ఆయన కవిత చేసిన వ్యాఖ్యలపై పార్టీలో చర్చించిన తర్వాత అధినేత నిర్ణయం తీసుకున్నారని.. ఇంకా ఆ విషయంలో స్పందించడానికి ఏమీ లేదని చెప్పారు. దీంతో పాటు– ఉప రాష్ట్రపతి ఎన్నికలకు కూడా తమ పార్టీ దూరంగా ఉంటుందని కెటిఆర్ ఈ సందర్భంగా వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుబట్టే సిబిఐకి కాళేశ్వరం కేసు అప్పగించారని కెటిఆర్ తెలిపారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుందని అన్నారు. జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ఏమీ తేల్చలేదని కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు. కాళేశ్వరం నీటిని వాడుకుంటూ ప్రాజెక్టును బద్నాం చేస్తున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేసినందుకు ప్రజలకు సిఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని అన్నారు. కొండపోచమ్మ నుంచి గ్రావిటీ– ద్వారానే గండిపేటకు నీరు వస్తుందని, మూసి ప్రాజెక్టులో విడతల వారి దోపిడి జరుగుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిహెచ్ఎంసి ఎన్నికల తర్వాత ఉచిత మంచినీటి పథకాన్ని ఎత్తి వేస్తారని ఎద్దేవా చేశారు. యూరియా ఇచ్చిన వారికి ఓట్లు– వేస్తామని చెప్పామని, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇద్దరు అభ్యర్థుల్లో ఇద్దరు మంచివారని కెటిఆర్ తెలియజేశారు. కానీ వారు కాంగ్రెస్ బిజెపి తరపున పోటీ– చేస్తున్నారని, బిజెపి కాంగ్రెస్ రైతులను వేధింపులకు గురిచేస్తున్నాయని అన్నారు. నోటా లేదు కాబట్టి ఉపరాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉంటున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ లో చేరానని కడియం శ్రీహరి కూడా చెప్పారని.. ఇంకా విచారణ ఏముంది? అని వారితో సిఎం సమావేశం పెట్టడం ద్వారా ఏం సందేశం ఇస్తున్నారని కెటిఆర్ ప్రశ్నించారు.

# నేపాల్‌లో రణరంగం..

## సోషల్ మీడియాపై నిషేధంతో హింస, 9 మంది మృతి

సోషల్ మీడియా వేదికలపై ప్రభుత్వం విధించిన నిషేధం నేపాల్‌ను రణరంగంగా మార్చింది. ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ యువత చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. రాజధాని ఖాట్మండులో సోమవారం జరిగిన నిరసనల సందర్భంగా పోలీసులు జరిపిన కాల్పుల్లో 9 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో మరో 42 మందికి పైగా గాయపడటంతో దేశవ్యాప్తంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.ఫేస్‌బుక్, యూట్యూబ్, ఎక్స్ సహా 26 సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను నిషేధిస్తున్నట్లు నేపాల్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా 'హమి నేపాల్' అనే సంస్థ ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులు, యువకులు సోమవారం ఉదయం ఖాట్మండులోని మైతిఘర్ వద్ద సమావేశమయ్యారు. "సోషల్ మీడియాను కాదు, అవినీతిని మూసేయండి," "మా భావప్రకటనా స్వేచ్ఛను హరించవద్దు" అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జాతీయ జెండాలు చేతబూని, జాతీయ గీతం ఆలపిస్తూ పార్లమెంట్ భవనం వైపు భారీ ర్యాలీగా కదిలారు. ఆందోళనకారులు పార్లమెంట్ భవనాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. బారికేడ్లను దాటుకుని లోపలికి చొచ్చుకెళ్లేందుకు యత్నించిన నిరసనకారులను అదుపు చేసేందుకు పోలీసులు మొదట టియర్ గ్యాస్, వాటర్ కానన్లను ప్రయోగించారు. అయినప్పటికీ ఆందోళనకారులు వెనక్కి తగ్గకపోవడంతో పోలీసులు కాల్పులు జరిపారు. ఈ ఘటనతో న్యూ బానేశ్వర్ ప్రాంతం దద్దరిల్లింది. కాల్పుల్లో గాయపడిన వారిని సమీపంలోని సివిల్, ఎవరెస్ట్ ఆసుపత్రులకు తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 9 మంది మరణించినట్లు సివిల్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మోహన్ చంద్ర రేగ్మి ధ్రువీకరించారు.సోషల్ మీడియా నిషేధం తమ ఆగ్రహానికి తక్షణ కారణమే అయినప్పటికీ, దేశంలో ఏళ్లుగా పేరుకుపోయిన వ్యవస్థాగత అవినీతే తమ ప్రధాన ఆందోళనకు కారణమని నిరసనకారులు స్పష్టం చేశారు. "ఈ నిషేధం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం. గత తరాలు అన్నీ సహించాయి, కానీ మా తరంతో ఇది ఆగాలి" అని ఇక్షమా తుమ్రోక్ అనే విద్యార్థిని ఆవేదన వ్యక్తం చేశారు.అల్లర్ల నేపథ్యంలో ఖాట్మండు జిల్లా యంత్రాంగం నగరంలోని పలు కీలక ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించింది. రాష్ట్రపతి, ప్రధాని నివాసాలు, సింఘ దర్బార్ పరిసరాల్లో మధ్యాహ్నం 12:30 నుంచి రాత్రి 10 గంటల వరకు కర్ఫ్యూ అమలులో ఉంటుందని అధికారులు ప్రకటించారు. ఖాట్మండులో మొదలైన ఈ నిరసనలు క్రమంగా దేశంలోని ఇతర ప్రధాన నగరాలకు కూడా వ్యాపిస్తున్నాయి.

# బీజేపీ నూతన కమిటీ

(మొదటి పేజి తరువాయి)

రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బూర నర్సయ్య గౌడ్, కాసం వెంకటేశ్వర్లు, బండారి శాంతి కుమార్, కొల్లి మాధవి, జయశ్రీ, బండా కార్తీక్ రెడ్డి, రఘునాథ్ రావు, కల్యాణ్ నాయక్‌లను నియమించినట్లు ఆయన వెల్లడించారు. అంతేకాకుండా, వివిధ మోర్చాలకు రాష్ట్ర అధ్యక్షులను కూడా నియమించారు.

# ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటింగ్ దూరంగా బిఆర్ఎస్

హైదరాబాద్ **సెప్టెంబర్ 8(జర్నలిస్ట్ వార్త):**ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎవరికి ఓటేయాలో తేల్చుకోలేక పోయింది. దీంతో నేడు జరుగనున్న భారత ఉప రాష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ ఒక నిర్ణయానికి వచ్చినట్టు– తెలుస్తోంది. ఎన్డీఏ, ఇండియా కూటమి.. రెండూ తెలంగాణకు ద్రోహం చేశాయంటోన్న బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో తటస్థ వైఖరి అవలంభించాలని చూస్తున్నట్టు– సమాచారం. ఉప రాష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉండాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నట్టు–, ప్రస్తుతం దేశ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఇదే సరైన నిర్ణయమని బీఆర్ఎస్ అధినేత భావిస్తున్నట్టు–గా ఆ పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది. దీనికి సంబంధించి నేడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధికారికంగా ప్రకటన చేసే అవకాశం ఉంది. బీఆర్ఎస్ కు రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్న సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ తాజా నిర్ణయంతో తెలంగాణ కాంగ్రెస్ అగ్గి మీద గుగ్గిలమవుతోంది. బీఆర్ఎస్– బీజేపీ చీకటి ఒప్పందం బట్టబయలు అయిందని ఆ పార్టీ విమర్శిస్తోంది. ఉపరాష్ట్రపతి ఎన్నికకు దూరం ఉండడం పరోక్షంగా బీజేపీకి మేలు చేయడం మాత్రమే అని చెడ్డీలు వేసుకొని రాజకీయాలను టీ–వీలో చూసే పిల్లవాడికి కూడా తెలుసు అంటూ ఆ పార్టీ అధికార ప్రతినిధి సామ రామ్మోహన్ రెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ సందేశంలో పేర్కొన్నారు. ఇదే బీఆర్ఎస్– బీజేపీ అసలు స్వరూపమని కూడా సామా విమర్శించారు.

# నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక పోలింగ్

(మొదటి పేజి తరువాయి)

ఈ ఎన్నకలను తెలంగాణకు చెందిన బిఆర్ఎస్ బహిష్కరించింది. అలాగే ఒడిషాకు చెందిన బిజూ జనతా దళ్ కూడా ఓటింగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకుంది. పాలక ఎన్డీఏ తరఫున మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ (67), విపక్ష 'ఇండీ' కూటమి నుంచి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి (79) పోటీచేస్తున్నారు.అన్ని పార్టీల ఎంపీలూ ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. ఈ ఎన్నికకు రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీ రిటర్నింగ్ అధికారిగా ఉన్నారు. పార్లమెంటు– భవనంలోని వసుధలో ఎఫ్–101 గదిలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. సాయంత్రం 6 గంటలకు ఓట్లు– లెక్కించి ఫలితం ప్రకటిస్తారు. వివిధ రాష్ట్రాల్లో పర్యటించి ఆయా పార్టీల మద్దతు కోరిన సుదర్శన్‌రెడ్డి కూడా దేశ రాజధానికి వచ్చేశారు. తాను ఏ పార్టీ తరఫునా పోటీ– చేయడం లేదని, రాజకీయాలకతీతంగా తనకు ఓటు వేయాలని ఆయన ఉభయ సభల ఎంపీలకు లేఖ రాశారు.తమ ఎంపీలు ఓట్లు సక్రమంగా వేసేందుకు వీలు కల్పిస్తూ రెండు కూటములూ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేశాయి. బీజేపీ ఎంపీలకు ఆ పార్టీ అధినాయకత్వం తలపెట్టిన రెండ్రోజుల వర్క్‌షాప్ ఆదివారం ఢిల్లీలో మొదలైంది. ప్రధాని మోదీ దీనికి హాజరయ్యారు. ఈ క్రమంలో సోమవారం ఎన్డీఏ ఎంపీలతో కలిసికట్టుగా వ్యూహరచనకు దిగారు. ఇక విపక్ష ఎంపీలకు కాంగ్రెస్ సోమవారం మధ్యాహ్నం సంవిధాన్ సదన్ సెంట్రల్ హాలులో మాక్‌పోల్ నిర్వహించి.. ఓటు ఎలా వేయాలో వివరించారు.ఉభయసభల్లో ఎన్డీఏకే సంఖ్యాబలం ఉంది. రెండు సభల్లో మొత్తం 788 మంది సభ్యులకు గాను ప్రస్తుతం 781 మందికి గాను లోక్‌సభలో 542, రాజ్యసభలో 239 మంది ఉన్నారు. ఎన్డీఏకి 425 మంది, ఇండీ కూటమికి 311 మంది, ఇతర ప్రతిపక్షాలకు 45 మంది సభ్యులున్నారు. ఇతర ప్రతిపక్షాల్లో వైసీపీ (11).. ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించింది. బీజేడీ (7) మద్దతు కోసం ఆ పార్టీ అధినేత, ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్‌కు ప్రధాని మోదీ స్వయంగా ఫోన్ చేశారు. సరైన సమయంలో తమ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని బీఆర్ఎస్ ఎంపీ కె.సురేశ్‌రెడ్డి మీడియాకు తెలిపారు. అయితే ఈ రెండు పార్టీలు తాజాగా ఎన్నికకు దూరంగా ఉండాలని నిర్ణయించాయి. బిఆర్ఎస్ పార్టీకి రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు.శిరోమణి అకాలీదళ్ వంటి ఏకసభ్య పార్టీలు, స్వతంత్రులు ఎటు– మొగ్గుతారో చూడాల్సి ఉంది. రహస్య బ్యాలెట్ విధానంలో పోలింగ్ జరుగనున్నందున.. అధికార కూటమి నుంచి సుదర్శన్‌రెడ్డికి క్రాస్‌ఓటింగ్ జరుగుతుందని కాంగ్రెస్ ఆశాభావంతో ఉంది. అటు బీజేపీ కూడా.. తమిళనాడు ఎంపీల్లో కొందరు తమ రాష్ట్రానికే చెందిన రాధాకృష్ణన్ వైపు మొగ్గుచూపుతారని అంచనా వేస్తోంది. దళిత, ఆదివాసీ ఎంపీలందరూ జస్టిస్ సుదర్శన్‌రెడ్డికే మద్దతివ్వాలని తమిళనాడుకు చెందిన వీసీకే ఎంపీ తిరుమావళవన్ ఒక లేఖలో పిలుపిచ్చారు. ఆయన పార్టీకి లోక్‌సభలో ఇద్దరు సభ్యులున్నారు. 2002 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి భైరాన్‌సింగ్ షెకావత్‌కు 454 ఓట్లు– రాగా.. ఆయనపై బరిలోకి దిగిన కాంగ్రెస్ సీనియర్ నేత సుశీల్‌కుమార్ షిండేకు 302 ఓట్లు– వచ్చాయి. వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతిగా ఎన్నికైనదు 516 ఓట్లు– సాధించగా.. ప్రత్యర్థి గోపాలకృష్ణ గాంధీకి కేవలం 244 ఓట్లు– వచ్చాయి. 2022 ఎన్నికల్లో జగదీప్ ధన్‌ఖడ్‌కు 520 ఓట్లు– వచ్చాయి. విపక్షాల ఐక్య అభ్యర్థి మార్గరెట్ ఆల్వా కేవలం 182 ఓట్లు– సాధించారు. ఈసారి ఎన్డీఏ అభ్యర్థికి 500 ఓట్లలోపే వచ్చే అవకాశాలున్నాయి. ప్రతిపక్షాలు తమకు ఉన్న మొత్తం 324 ఓట్లు– సాధించినప్పటికీ.. అన్ని ఎక్కువ ఓట్లు– పొంది ఓడిపోవడం ఇదే మొదటిసారి అవుతుంది. చెల్లని ఓట్లపై రెండు కూటముల్లో ఆందోళన నెలకొంది. 2022లో 15 మంది ఎంపీల ఓట్లు– చెల్లకపోవడమే దీనికి కారణం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంపీలకు కూడా ఓటు– వేయడం రాకపోతే ఎలాగని ఉభయ కూటముల నేతలు తలలు పట్టుకుంటున్నారు. ఎంపీలు తమ ఓటింగ్ ప్రాధాన్యాలను అక్షరాల్లో కాకుండా అంకెల ద్వారా సూచించాలని.. కానీ కొందరు అది గ్రహించలేక పోతున్నారని వారు చెబుతున్నారు. అంతేగాక.. ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిర్దిష్ట పెన్నులతోనే వారు తమ ప్రాధాన్యాలను తెలుపవలసి ఉంటుంది. మరే ఇతర పెన్నులు వాడినా ఓటు చెల్లదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రతి 15 మంది పార్టీ ఎంపీలకు ఒక సమన్వయకర్తను నియమించింది. ప్రతిపక్ష సభ్యులను సమన్వయపరిచేందుకు ప్రత్యేక బృందాలను మోహరించింది.

# గోదావరితో హైదరాబాద్ నీటి గోస తీరుస్తాం

(మొదటి పేజి తరువాయి)




రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో ఈ పనులు చేపట్టనున్నారు. రెండేళ్లలో గోదావరి ఫేజ్ 2, 3 పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.గోదావరి నదీ జలాలను మూసీ నది, ఈసా నదిలో సమ్మేళనం చేసి నగర ప్రజల దాహార్తిని తీర్చుతాం. హైద్రాబాద్ నగరంకు ప్రపంచ దేశాల్లో గొప్ప పేరుంది. 1908లో నగర ప్రమాదాన్ని నివారించడానికి నిజాం సర్కార్ ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ ప్రాజెక్టులను నిర్మించారు. ప్రపంచంలోనే గొప్ప ఇంజినీర్లతో నిజాం సర్కార్ ఈ ప్రాజెక్టులు కట్టింది. దూరదృష్టితో ఆలోచించి ఈ ప్రాజెక్టులు కట్టడంతో నగర దాహం తీరుతోంది. నగరంలో జనాభా పెరుగుతోంది, ఉద్యోగాల కోసం హైదరాబాద్ వస్తున్నారు. నగర జనాభా కోటిన్నరకు చేరింది. పీజేఆర్ ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఖాళీ కుండలతో అసెంబ్లీ ముందు ధర్నాలు చేసి.. మంజీరా, కృష్ణా జలాలను హైదరాబాద్ తరలించారు. రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నపుడు శ్రీపాద ఎల్లంపల్లి నీటిని తరలించడానికి శంకుస్థాపన చేస్తే 2014 నుంచి నగరానికి వచ్చాయి' అని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో పాదయాత్ర చేసినప్పుడు మూసీ నదిని ప్రక్షాళన చేయాలని ప్రజలు చెప్పారని అన్నారు. సమస్యలు సృష్టించినా సమన్వయంతో ముందుకెళ్తున్నామన్నారు. తాగునీరు అందించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎవరు అడ్డం వచ్చినా ఈ పథకం పూర్తి చేస్తాం. నల్గొండ ప్రజల కోసమే మూసీ ప్రక్షాళన చేస్తున్నాం. ఈ పథకం ద్వారా హైదరాబాద్ తాగునీటి సమస్య పరిష్కారమే కాకుండా, నల్గొండ ఫ్లోరైడ్ సమస్య తీరుతుంది. భారత రాష్ట్ర సమితి వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరిగింది. మూసీ నది ప్రక్షాళన ఎందుకు జరగకూడదో చెప్పాలి. త్వరలో మహారాష్ట్రకు వెళ్లి అక్కడి సీఎంను కలుస్తామని సీఎం అన్నారు. నల్గొండ ప్రజల కోసమే మూసీ నదిని ప్రక్షాళన చేస్తున్నాం అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సబర్మతి, యమునా, గంగా నది ప్రక్షాళన జరగొచ్చు కానీ.. మూసీ నది ప్రక్షాళన జరగొద్దా? అని సీఎం ప్రశ్నించారు. రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో పనులు చేయనున్నారు. రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. నల్లగొండ జిల్లాలో మూసీ నది కాలుష్యానికి మారు పేరుగా మారింది. ఆ నీరు త్రాగి పశువుల ప్రాణాలే కాదు మనుషుల ప్రాణాలు కూడా పోతున్నాయి. మూసీ నది నీటి వల్ల ఆడబిడ్డలకు పురిటి సమస్యలకు కారణం అవుతుంది. నల్లగొండ జిల్లాలో పర్యటించినప్పుడు అక్కడ పరిస్థితి చూసి మూసీ ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నా.

హైదరాబాద్ నగరంలో డ్రైనేజీల నీరు, కంపెనీల కాలుష్యం మూసీలో కలవకుండా ఈ నిర్ణయం తీసుకున్నాను. ఆ నీటిని శుద్ధి చేసేందుకు ఎస్టీపీలు పెట్టడం జరిగిందన్నారు. గేట్ వే ఆఫ్ డిల్లీ, గేట్ వే ఆఫ్ ముంబై ఉంది. ఇప్పుడు గేట్ వే ఆఫ్ హైదరాబాద్ కూడా ఉంటది. హైదరాబాద్ అభివృద్ధికి అందరూ కలిసి రావాలి. అందుకు మీ అందరి సహకారం కావాలి. రాబోయే రోజుల్లో లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చేద్దాం. ఎవరు అడ్డుకున్నా మన ప్రభుత్వం తిప్పి కొడుతుందన్నారు. ఇది ఇందిరమ్మ రాజ్యం, పేద్దోళ్ల రాజ్యం. పేదోళ్లకు న్యాయం జరుగుతుందని అనుకుంటున్నాను. 2014 నుంచి బీఆర్ఎస్ ఒక్క చుక్క నగరానికి తీసుకు రావాలనే ఆలోచన చేయలేదని, తాము మరలా అధికారంలోకి వచ్చాక గోదావరి నీటిని తీసుకురావడానికి ప్రణాళికలు చేసి ముందుకెళ్తున్నామన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కట్టి 2 లక్షల ఎకరాలకు నీళ్లిస్తాం అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.అప్పట్లో ఐటీ– మంత్రిగా ఉన్న వ్యక్తి నగరానికి వచ్చే నీటిని నెత్తి మీద చల్లుకున్నాడు. ఆయన నీళ్ళు చల్లుకున్నంత మాత్రాన చేసిన పాపాలు ఎక్కడికి పోవు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే వివిధ ప్రాజెక్టుల నుంచి నగరానికి నీళ్లు తీసుకువచ్చారు. 2014 నుంచి ఒక్క చుక్క నగరానికి తీసుకురావాలనే ఆలోచన చేయలేదు. తిరిగి మేము అధికారంలోకి వచ్చాక గోదావరి నీళ్ళని తీసుకురావడానికి ప్రణాళికలు తయారు చేసి ముందుకెళ్తున్నాం. ఒక వ్యక్తి తాడిచెట్టు–లాగా పెరిగాడు కానీ ఏమి లాభం లేదు. గోదావరి జలాలు కాళేశ్వరం నుండి వచ్చేవే కదా అంటున్నాడు. కానీ వాళ్ళు కట్టిన కాళేశ్వరం.. కూలేశ్వరం అయింది. శ్రీపాద ఎల్లంపల్లి మీ తాత ముత్తాతలు కట్టలేదు. గోదావరి జలాలు నగరానికి వస్తున్నాయంటే శ్రీపాద ఎల్లంపల్లి మూలం. కాకా సూచన మేరకు ప్రాణహిత చేవెళ్లకు అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుగా అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి నామకరణం చేశారు. చేవెళ్లలో రాజశేఖర్ రెడ్డి వేసిన శిలాఫలకం లేదా. కానీ దాన్ని ఆపి రంగారెడ్డి జిల్లాకు అన్యాయం చేశారు. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు దగ్గర 152 మీటర్ల ఎత్తులో కడతాం అని అడిగాం. 149 మీటర్లకు ఒప్పుకున్నారు. గోదావరి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కట్టి 2 లక్షల ఎకరాలకు నీళ్లిస్తాం. చేవెళ్ల, పరిగి, వికారాబాద్ కు నీళ్ళు తీసుకువస్తామని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు.

# బీజేపీకి చాన్స్ ఇవ్వొద్దు


(మొదటి పేజి తరువాయి)

నాయకత్వం క్రియాశీలకంగా ఉండాలనీ, ముఖ్యంగా చేరికల విషయంలో దూకుడుగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేసింది. ముఖ్యంగా పార్టీని వీడిన నాయకులకు తిరిగి రావాలని ఆహ్వానించింది. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. వారంరోజుల్లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులను నియమించాలని నిర్ణయించింది. ఈ నెలాఖరులో గ్రామ, మండల కాంగ్రెస్ అధ్యక్షులను నియమించే ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా అన్ని స్థాయిలో నాయకులు కృషి చేయాలని సూచించింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకునేందుకు పార్టీ నిర్మాణం బలంగా ఉండాల్సిన అవసరముందని సూచించింది. అయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయిన తర్వాతనే స్థానిక ఎన్నికలను నిర్వహించాలని భావిస్తోంది. అందుకోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధంగా ఉండాలని క్యాడర్‌ను ఆదేశించింది. పార్టీని మూడు క్యాటగిరీలుగా అభివృద్ధి చేయాలని సూచించింది. అందుకోసం ఇప్పటికే కో ఆర్డినేటర్లను నియమించినట్టు తెలిపింది. టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్ బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ఈనెల 15న కామారెడ్డిలో జరగనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా సమావేశం ఆయనకు అభినందనలు తెలిపింది.

కాంగ్రెస్ పార్టీలో అన్ని వర్గాలకు చెందిన నాయకులు బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నారని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్ చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత తీసుకోవాలని కోరారు. దేశానికి రోల్ మోడల్‌గా తెలంగాణ నిలిచిందన్నారు.లక్ష మందితో కామారెడ్డిలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. ఓట్ చోరీపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎనలేని పోరాటం చేస్తున్నారనీ, ఆయనకు అండగా ఉండాలని చెప్పారు. పదవే పరమావధిగా భావించే మోడీ, అమిత్ షా ఓట్ చోరీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. దీని కారణంగానే మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చారని చెప్పారు. బీజేపీ నాయకులకు ఎన్నికలు వస్తే దేవుడు గుర్తొస్తారని ఎద్దేవా చేశారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజరుకుమార్ దేవుళ్ళ పేరు చెప్పి గెలిచారని విమర్శించారు. దేవుళ్ళకు, బీజేపీకి ఏం సంబంధమని ప్రశ్నించారు. 2029లో మోడీకి పరాభవం తప్పదని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ ఖేల్ ఖతమని చెప్పారు. ఎమ్మెల్సీ కవిత ప్రకటనతో కేసీఆర్ కుటుంబం దోపిడీ బట్ట బయలైందని తెలిపారు. కార్లలో డీజిల్ పోసుకోలేని కేసీఆర్ కుటుంబం%ొ%అవినీతి సొమ్ముతో వేల కోట్లకు పడగలెత్తిందని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

జర్నలిస్ట్ వార్త
మంగళవారం 9 సెప్టెంబర్ 2025

## కాళోజి పురస్కారం అందుకున్న నెల్లుట్ల రమాదేవిని
# సన్మానించిన కొలిపాక సతీష్



**స్టేషన్ ఘన్పూర్/సెప్టెంబర్8 (జర్నలిస్ట్ వార్త):** స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని శివునిపల్లికి చెంది న రచయిత్రి నెల్లుట్ల రమాదేవికి కాళోజి పురస్కారం అవార్డు ప్రకటించిన సందర్భంగా డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ కొలిపాక సతీష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీనాయకులునెల్లుట రమాదేవిని శాలువాతో ఘనంగా సన్మానించా రు. ఈ సందర్భంగా కొలిపాక సతీష్ మాట్లాడుతూ ముఖ్యంగా నెల్లుట్ల రమాదేవికి కాళోజి పురస్కారం రావడం హర్షించదగ్గ విషయమని,రమాదేవి కార్టూనిస్ట్ తో పాటు అనేక పుస్తకాలు రచించి, ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. వారు గతంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం, సినారె సాహిత్యం తో పాటు అనెక అవార్డులు పొందారని,ఈ రోజు కాళోజి పురస్కారం అవార్డు ఘనపూర్ పట్టణ కేంద్రానికి చెందిన రమాదేవి కి తెలంగాణ రాష్ట్ర స్థాయిలో రావడం చాలా ఆనందం గా ఉందని అన్నారు. అవార్డు ప్రకటించిన తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మేకల మల్లేష్, మామిడ్ల శ్రీనివాస్, నీల రాములు, షేక్ జానీ,జంపాల శ్రీకాంత్, పొన్న మధు తదితరులు పాల్గొన్నారు.

## బుర్ర యాకయ్యకు ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడు సత్కారం



**బయ్యారం/సెప్టెంబర 8( జర్నలిస్టు వార్త):** మహబూబాబాద్ జిల్లాలోని శ్రీ చైతన్య ఈ టెక్నో స్కూల్లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నటువంటి బయ్యారం మండలానికి చెందిన బుర్ర యాకయ్య ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ప్రశంస పత్రంతో పాటు మెమొంటోను జిల్లా ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గండు మురళి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్బంగా పాఠశాల ప్రిన్సిపాల్ మదర్ మాట్లాడుతూ విద్యార్థులలో క్రీడా నైపుణ్యాన్నీ నింపుతూ శారీరక ఆరోగ్యాన్ని పెంపొందిస్తూ క్రీడారంగంలో అనేక మంది విద్యార్థులను ప్రతిభవంతులుగా తయారు చేశారని తెలిపారు. పాఠశాల అభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయుడు యాకయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు. వరుసగా రెండవసారి జిల్లా ప్రైవేట్ ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఎన్నికవ్వడంపట్ల బయ్యారం పేరును జిల్లా స్థాయిలో నిలపడం గ్రామానికి నిజమైన గౌరవం అని పలువురు అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా ఎమ్మెల్యే కోరం కనకన్న జన్మదిన వేడుకలు



**బయ్యారం/ సెప్టెంబర్ 8( జర్నలిస్ట్ వార్త):** బయ్యారం మండలం గంధంపల్లి కొత్తపేట ఉమ్మడి గ్రామపంచాయతీలో గ్రామ అధ్యక్షులు కారుబోతుల రామ్మూర్తి అధ్యక్షతన ఇందిరాగాంధీ సెంటర్ లో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య జన్మదిన వేడుకలు మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ ప్రవీణ్ నాయక్ చేతుల మీదుగా బర్త్ డే కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం ఇందిరా గాంధీ విగ్రహం వద్ద మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ జూకంటి సీతారాం రెడ్డి,వారితో పాటు ఉమ్మడి గ్రామపంచాయతీ నాయకులు, సీనియర్ కార్యకర్తలు,మాజీ ఎంపీటీసీలు,మాజీ వార్డ్ నెంబర్లు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో న్యూడెమోక్రసీ అభ్యర్థులను గెలిపించాలి

**-ఆవునూరి మధు.**





**బయ్యారం/సెప్టెంబర్ 8(జర్నలిస్ట్ వార్త):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్థులను గెలిపించాలని న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఆదివారం అల్లిగూడెంలో ఏజన్సీలో పార్టీ గ్రామ ముఖ్య లీడర్ల జనరల్ బాడీ సమావేశం బానోత్ నర్సిహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ జనరల్ బాడీకి ముఖ్య అతిథిగా హాజరైన ఆవునూరి మధు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశంలో నియంతృత్వ ఫాసిస్టు విధానాలు అమలు జరుగుతున్నాయని, పీడిత ప్రజల,మైనారిటీల,దళిత, ఆదివాసీల హక్కులు ప్రమాదంలో పడ్డాయని అన్నారు. అర్బన్ నక్సలైట్ల పేరా లౌకిక ప్రజాస్వామిక శక్తులపై ఉక్కు పాదం మోపుతున్నారని,ఆపరేషన్ కగార్ పేర ఆదివాసీలను,మావోయిస్టులను వందల సంఖ్యలో హతమారుస్తున్నారని అన్నారు. కార్పోరేట్ వర్గాల ప్రయోజనాల కోసమే మోడీ ప్రభుత్వం నెత్తురు టేరులను పారిస్తున్నదని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీ గత రెండు సంవత్సరాలుగా స్థానిక సంస్థల ఎన్నికలు జరపకుండా వాయిదా వేస్తూ వస్తున్నదని తద్వారా గ్రామాల అభివృద్ధి కుంటు పడిందని అన్నారు. హై కోర్టు ఆదేశించినా స్థానిక ఎన్నికలు జరపటంలేదని,కుంటి సాకులతో వాయిదా వేస్తున్నదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల వ్యతిరేకతను ఎదుర్కొంటున్నదని, అందుకే స్థానిక ఎన్నికలు జరపటానికి భయపడుతున్నదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో ప్రజల హక్కులు హరించబడుతున్నాయని,ప్రజల హక్కుల పరిరక్షణ కోసం విప్లవ పార్టీ సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీని ప్రజలు ఆదరించాలని అన్నారు. పార్టీ శ్రేణులు స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలని మంచి విజయాలు సాధించాలని అన్నారు. ఈ జనరల్ బాడీలో పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, పార్టీ బయ్యారం మండల కార్యదర్శి మోకాళ్ళ మురళీ క్రిష్ణ, పార్టీ జిల్లా నాయకులు యాకన్న,పూనెం బిక్షంలు ప్రసంగించారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు మాదంశెట్టి నాగేశ్వరరావు, మేకపోతుల నాగేశ్వరరావు, బానోత్ హెూలీ, భూక్యా రాము,శోభన్,గంగారపు బిక్షం,సూర్నపాక రాంబాబు, పూనెం లింగన్న,పూనెం వెంకటేశ్వర్లు, దేవిరెడ్డి,చింతా క్రిష్ణ, భూక్యా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కాషాయ జెండా ఎగుర వేయాలి



**రాయపర్తి/సెప్టెంబర్ 8(జర్నలిస్ట్ వార్త):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ6జెండా ఎగుర వేయాలని బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ మండల అద్యక్షుడు నూనే అనిల్ ఆద్వర్యంలో నిర్వహించిన మండల ప్రవాస్ యోజన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లె కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలు, మోసపూరిత వాగ్దానాలతో గద్దె నెక్కిందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపుగా రెండేళ్ళ కాలం కావస్తుందని ఆ హామీల అమలు లో పూర్తిగా వైఫల్యం చెంది ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మూట కట్టుకుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి రేవంత్ రెడ్డి సర్కారు భయపడుతోంది అని తెలిపారు. స్థానిక ఎన్నికల ఆలస్యం కావడంతో గ్రామాల్లో నిధులు రాక అభివృద్ధి కుంటు పడిందని దీనికి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే భాద్యత వహించాల్సి ఉంటుంది అని తెలిపారు. గ్రామాల అభివృద్ధి -దేశాభివృద్ధి అని గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అధిక శాతం నిధులు కేటాయించి గ్రామాల్లో అభివృద్ధి కి ఖర్చు చేస్తున్నదని తెలిపారు. ఇటీవల ప్రకటించిన జీఎస్టీ స్లాబ్స్ తగ్గింపు వల్ల పేదలు,మధ్యతరగతి, రైతులు, విద్యార్థులు అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ శ్రేణులు క్షేత్ర స్థాయిలో పర్యటించి అన్ని వర్గాల ప్రజలతో మమేకమై బీజేపీ అభ్యర్థుల విజయానికి కష్ట పడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సీనియర్ నాయకులు కన్నెకంటి క్రృష్ణారెడ్డి, గడ్డం నరేంధర్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రావన్,యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాపాక ప్రశాంత్, జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్,మండల ఉపాధ్యక్షుడు చిర్ర నాగరాజు,బద్రి నాయక్,గోరంట్ల ప్రభాకర్,మండల మాజీ ప్రధాన కార్యదర్శి బూర్గు నవీన్, ఎస్సీ మోర్చా అద్యక్షుడు గారె అశోక్,సోడియా సురేష్,బండారి దినేష్,యువమోర్చా నాయకులు జక్కుల సందీప్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి బూత్ కి బిజెపి పార్టీ ని విస్తరించాలి

**బిజెపి జిల్లా నాయకుడు గాజుల సంపత్**



**స్టేషన్ ఘన్పూర్/సెప్టెంబర్8 (జర్నలిస్ట్ వార్త) :** జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రతి బూత్ కి బిజెపి పార్టీని విస్తరించాలని బిజెపి జిల్లా నాయకుడు గాజుల సంపత్ అన్నారు. పల్లె పల్లెకి బిజెపి కార్యక్రమంలో బిజెపి జనగాం జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ ఆదేశానుసారం జిల్లాలో ఉన్న ప్రతి బూత్ కి బిజెపి ని విస్తరిం చాలి అనే ఉద్దేశ్యంతో ఏర్పాటుచేసిన ప్రవాసి యోజన కార్యక్రమం లో భాగంగా మండలానికి ఒక ముఖ్య అతిధిని పంపించడం జరిగింది. అందులో భాగంగా బిజెపి మండల అధ్యక్షుడు గంటే ఉపేందర్ యాదవ్ అధ్యక్షతన చిల్పూర్ మండలంలోని చిల్పూర్ గుట్ట, పల్లగుట్ట గ్రామం లో శక్తి కేంద్ర ఇంచార్జి బాల్నే శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో 70,71,72,73 బూత్ లలో పర్యటిం చడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన జనగాం జిల్లా బిజెపి నాయకుడు గాజుల సంపత్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అంద జేస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ గ్రామ గ్రామాన బిజెపి పార్టీని బలోపేతంచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి, బిజెపి చిల్పూర్ మండల అధ్యక్షుడు గంటె ఉపేందర్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి తోకల సంపత్ రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు బాల్నే శ్రీనివాస్ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ కాదుగాయ రమేష్, మండల ప్రధానకార్యదర్శి వెలిశాల శ్రీనివాస్,మండల ఓబీసీ అధ్యక్షుడు ఊరటి రాజు ముదిరాజ్,మండల దళిత మోర్చా అధ్యక్షుడు కందుకూరి రజినీకార్, బూత్ అధ్యక్షులు సాదం వేణు యాదవ్, అనగోని సంతోష్ గౌడ్, కన్నెబో యిన రవి యాదవ్,వేల్పుల సంపత్ యాదవ్,ముక్కెర గోపాల్ యాదవ్, బిజెపి కుటుంబ సభ్యులు తదితరు లు పాల్గొన్నారు.

# గురుకులంలో కోతులు బాబోయ్

**-సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయండి.**

**-ఎమ్మెల్యేకి వినతిపత్రం.**

**పేరెంట్స్ కమిటీ 1,50 వేలు ఏర్పాటు**




**కల్లూరు/సెప్టెంబర్8(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో సంచరిస్తున్న కోతుల నుండి విద్యార్థులను,టీచర్లను కాపాడాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కు పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు కోలికపోగు శ్రీనివాసరావు మాట్లాడుతూ కల్లూరు సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో కోతులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదనకు గురయ్యారు. కళాశాలలో 640 మంది బాలికలు ఉన్నారని గత మూడు సంవత్సరాల నుంచి పిల్లలు పడుతున్న ఇబ్బందులు దృష్ట్యా ఎన్ని ప్రయత్నాలు చేసినా కోతులు కళాశాల నుంచి వెళ్లిపోవట్లేదని దానికి కొండముచ్చు లాంటి వేషంతో కోతులు అల్లించడం జరిగిందని,బాంబులు పేల్చమని ఇలా ఎన్ని ప్రయత్నాలు చేసినా కోతులు వెళ్లిపోవట్లేదని అన్నారు. ప్రతి రోజు విద్యార్థులను టీచర్లను కోతులు గాయపరచడం జరుగుతుందని ఆవేదన వ్యక్తపరిచారు. దీనికి ఏకైక మార్గం హాస్టల్ చుట్టూ ప్రహరీ గోడకు సోలార్ ఫెన్సింగ్ వేసి కోతులు నుండి విద్యార్థులను టీచర్లు ను రక్షించాలని పేరెంట్స్ కమిటీ తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యార్థులకు సరిపడా వాష్ రూమ్స్ లేవని తీవ్ర ఆందోళన చెందుతున్నారని గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులు పడుతున్న బాధను అధికారుల దృష్టికి తీసుకువెళ్తున్న వారు ఏ విధంగా స్పందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు అనుక్షణం భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. సోలార్ పెన్సింగ్ కొరకు తల్లిదండ్రులు కమిటీ నుండి స్వచ్ఛందంగా 1,50,000 వేల రూపాయలు సమకూర్చడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. వెంటనే ఉన్నతాధికారులు దృష్టి సారించి పిల్లను రక్షించడం కోసం తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. అదేవిధంగా మండలంలో ఏ గ్రామంలో ఎక్కడ చూసినా కోతులు బీభత్సం సృష్టిస్తున్నాయని ప్రజలు కోతులు దాడికి గురై పదుల సంఖ్యలో హాస్పిటల్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని ఇప్పటికైనా కోతుల నుంచి రక్షించాలని దీని మీద ప్రభుత్వం సరైన దృష్టి పెట్టి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఒకే వీధి.. రెండు గ్రామాలు..
# రెండు రాష్ట్రాలు..!




రెండు రాష్ట్రాల గ్రామాల సరిహద్దు రహదారి

**వేంసుర్/సెప్టెంబర్ 8(జర్నలిస్ట్ వార్త):** జంట నగరాల పేర్లు వినే ఉంటాం.. అలానే రెండు రాష్ట్రాల నడుమ, రెండు గ్రామాల మధ్య కొంతైనా సరిహద్దు ఉంటుంది. కానీ తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లా వేంసూరు మండలం వెంకటాపురం, ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లా చాట్రాయి మండలం కృష్ణారావుపాలేనికి కేవలం రహదారే హద్దు. కుడి వైపు కృష్ణారావుపాలెం ఉండగా, ఎడమ వైపు వెంకటాపురం ఉన్నాయి. రహదారి మీద మూట భుజాన పెట్టుకున్న వ్యక్తి ఆంధ్రలో నుంచి బయలుదేరి తెలంగాణలోకి సెకన్లలో చేరుతున్నాడు. ఓ ఇంటిలో ఉదయం సమయంలో కల్లాపు చల్లితే పక్క రాష్ట్రంలో పడేంత చేరువలో ఉన్నాయి. ఇక్కడి ప్రజలందరూ కలిసి కట్టుగానే ఉంటారు. సంబరాలు, పండగలూ కలసి మెలిసి నిర్వహించుకుంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే బయట వ్యక్తులు వస్తే ఇవి రెండు రాష్ట్రాల నడుమ రెండు గ్రామాలుగా చెబితే తప్ప తెలియదు. ఇక రాష్ట్ర విభజన వరకూ ఇక్కడి విద్యార్థులు వెంకటాపురంలోనే ఉన్నత పాఠశాలలో చదువుకున్నారు. తర్వాత చనుబండ ఉన్నత పాఠశాలకు స్థానికత కోసం వస్తున్నారు.


# కాంగ్రెస్ పార్టీ వైఖరి నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ






**ఖమ్మం/సెప్టెంబర్8(జర్నలిస్ట్ వార్త):** భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ రమేశ్ ఆధ్వర్యంలో హామీలు అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరినిబిజెపి ఆధ్వర్యంలో సోమవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ లో మెమొరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన వైఖరిని తీవ్రంగా ఖండించడం జరిగింది. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా జిల్లా ప్రజలకు చేసింది ఏమీ లేదని, యావత్తు ఖమ్మం జిల్లా ప్రజానీకం బిజెపి వైపు చూస్తుందని రానున్న రోజుల్లో ఖమ్మం జిల్లాలో కాషాయ జెండా ఎగరడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమం ల్లోసత్తుపల్లి నియోజకవర్గ బీజేపీ పార్టీ పార్లమెంటు కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్,సత్తుపల్లి రూరల్, టౌన్, వేం సూర్ అధ్యక్షులు శాలి శివ కృష్ణ,విజయ్,ప్రభాకరరెడ్డి, వీరం రాజు, మట్టా ప్రసాద్ , బిజెవై ఎం జిల్లా కార్యదర్శి సురేందర్ రెడ్డి, మెరుగూ శేషగిరి, మంద శివ,చీకటి వసంతరావు, అపతి వెంకటరామారావు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రధాన ఉపాధ్యాయురాలికి పద్మశాలి సంఘం తరపున సన్మానం



**హుజురాబాద్/సెప్టెంబర్:(జర్నలిస్ట్ వార్త):** హుజురాబాద్ మండలం శాలపల్లి ప్రాథమిక పాఠశాల లో ఉత్తమ సేవలు అందించినందుకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వచ్చినందుకు ప్రధానోపాధ్యాయురాలు.పప్పుల శారదరికి శాలపల్లి పద్మశాలి గ్రామ శాఖ అధ్యక్షులు వేముల రమేష్ ఆధ్వర్యంలో మేమెంటో శాలువాతో ఘనంగా సన్మానించారు.ముఖ్య అతిథిగా బీసీ ఆజాది ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చిలుకమారి శ్రీనివాస్, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు జడల సదాశివ, ప్రధాన కార్యదర్శి ముషం సత్యం, కోశాధికారి మెరుగు నగేష్ సహాయ కార్యదర్శి దుస శ్రీనివాస్, గుత్తికొండ అంజయ్య, ఎంపిటిసి తాజా మాజీ గద్దెల లలిత, ప్రాథమిక పాఠశాల చైర్మన్ మ్యాడదశ్రీలత,బీసీ ఆజాద్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బింగి రాణి, ఎడ్ల రిషిత, కొడిగోటి రాణి, దేవోజు స్వరాజ్యం,కేతమండి అనిత, హుజురాబాద్ సొసైటీ సంఘం కోశాధికారి గుండేటి దేవయ్య,శాలపల్లి గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆలయ అభివృద్ధికి నవగ్రహ ప్రతిష్టాపనకు నగదు అందజేత





**గణపురం/సెప్టెంబర్8(జర్నలిస్ట్ వార్త): ది** గణపురం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం చంద్రగ్రహణ అనంతరం సోమవారం ఆలయంలో ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ సంప్రోక్షణ అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించడం జరిగింది అదేవిధంగా రానున్న కార్తీకమాసం లో గణపతి నవగ్రహ శివలింగ ప్రతిష్ట మహోత్సవం జరగనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం గణపురం మండల కేంద్రం చెందిన తిప్పని అరుణాదేవి. కృష్ణమూర్తి దంపతులు ఆలయంలో ప్రతిష్టాపనలో భాగంగా గణపతి విగ్రహం కొరకు 25.000 వేల రూపాయలను అదేవిధంగా వరంగల్ వాస్తవ్యులు బానకారి ఊర్మిళ. రమేష్ చారి దంపతులు ప్రతిష్టాపనలో భాగంగా ఆలయ అభివృద్ధికి 10.000 రూపాయలు ను ఆలయ అధ్యక్షులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్ మూల శ్రీనివాస్ గౌడ్ బటిక స్వామి దైవాల భద్రయ్య పాండవుల భద్రయ్య బూర రాజగోపాల్ మాదాసు అర్జున్ మాదాసు మొగిలి ఉయ్యాల బిక్షపతి తదితర భక్తులు పాల్గొన్నారు.

# వ్యాధి లక్షణాలు గుర్తించి మందులు పంపిణీ



**తల్లాడ/సెప్టెంబర్8(జర్నలిస్ట్ వార్త):** కుర్నవల్లి ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లో టీబి ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రామ్ డాక్టర్. ప్రత్యూష సమక్షం లో సోమవారం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ ప్రత్యూష మాట్లాడుతూ వ్యాధి లక్షణాల గురించి వివరించి, వల్నరబుల్

పాపులేషన60 సంవత్సరాలు పై బడిన వారు షుగర్ వ్యాధిగ్రస్తులకు 5 సంవత్సరాల క్రితంటీబి మందులు వాడిన వారు. 3 సంవత్సరాల క్రితం టీబి మందులు వాడిన కాంటాక్ట్ పర్సన్స్. ఆయాసం, హెచ్ఐవి, డయాలసిస్, క్యాన్సర్ ఇతర దీర్ఘకాలిక వ్యాధుల తో బాధపడుతున్న వారందరికీ. స్క్రీనింగ్ చేసి టీబీ వ్యాధి లక్షణాలున్న 92 మంది నుంచి శాంపిల్స్ సేకరించడం జరిగిందన్నారు. ఎక్రేలకు మరుసటి రోజు వచ్చి వెహికల్ లో తీసుకెళ్లి ఛాతి ఎక్స్ రేలు తీయిస్తాం అని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిబి నోడల్ అధికారి పెద్ద పుల్లయ్య తల్లాడ పంచాయతీ కార్యదర్శి వేణుటీబీ చికిత్స సూపర్వైజర్ వై సురేష్ టీబీ ల్యాబ్ సూపర్వైజర్ ఆర్ సంజీవ్ కుమార్, కుమారి ఏఎన్ఎం ఆదిలక్ష్మి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిల్లుపాడు గ్రామానికి వీధిదీపాలు లేవు

**తల్లాడ/సెప్టెంబర్8(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామములో వీధి దీపాలు వెలగక చీకటి మయంగా మారింది సంబంధిత అధికారులు పట్టించుకోక ఎక్కడి సమస్య అక్కడనే ఉంది.ప్రజలు ఇబ్బందులు పడుతున్న సెక్రెటరీ పట్టించు కోవడం లేదని వాపోతున్నారు.చిమ్మ చీకటి. రాత్రి వేళలో పాములు తేళ్లు అనేక విషపు పురుగులు ప్రజలు ఇబ్బందులు పేరుకే వీధిలైట్లు. గత రెండు నెలలుగా వీధిలైట్లు పనిచేయట్లేదు. ఈ దారిన ప్రయాణించే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ వీధిలైట్ల సమస్యను పరిష్కరించి వెలుతురును పునరుద్ధరించవలసిందిగా వార్డు ప్రజలు కోరుతున్నారు



# పోలిటికల్ పార్టీలతో ఎంపీడీవో సమావేశం



**కల్లూరు/సెప్టెంబర్8(జర్నలిస్ట్ వార్త):** ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం కల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్ వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముసాయిదా ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాలపై వారి అభిప్రాయాలు, అభ్యంతరాలను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సమావేశానికి మండలంలోని పలు రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే మా లక్ష్యం

## :జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్



**భూపాలపల్లి/సెప్టెంబర్8(జర్నలిస్ట్ వార్త):** ప్రజల సమస్యల పరిష్కారమే మా లక్ష్యం మనిజిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ ప్రజల నుండి మొత్తం 15 వినతిపత్రాలను స్వీకరించారు. ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా పరిశీలించిన ఎస్పీ , సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి తక్షణ చర్యలు చేపట్టేలా సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రతి సమస్యపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని, ప్రజలకు త్వరితగతిన న్యాయం జరిగేలా కట్టుబడి ఉంటామన్నారు. పారదర్శకతతో పనిచేయడం పోలీసు విభాగం ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు.జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చడంలో పోలీసు విభాగం ఎల్లప్పుడూ ముందుంటుందని ఎస్పీ భరోసా ఇచ్చారు.

# గ్రామస్థాయిలో మూవ్ మెంట్ శాఖల సమన్వయంతో విజయవంతం చెయ్యాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**భూపాలపల్లి/సెప్టెంబర్8(జర్నలిస్ట్ వార్త):** ఆది కర్మయోగి అభియాన్ మిషన్ ను గ్రామస్థాయిలో మూవ్ మెంట్ లాగా అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చెయ్యాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఆది కర్మయోగి అభియాన్ మిషన్ పై మిషన్ భగీరథ, విద్య, వైద్య, డిఆర్డిఓ, గిరిజన సంక్షేమ, మహిళా సంక్షేమ, అటవీ తదితర శాఖల అధికారులతో డిస్ట్రిక్ ప్రాసెస్ ల్యాబ్ అవగాహన సమావేశం నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన జిల్లాలో కాటారం, పలిమెల, మహా ముత్తారం, మహాదేవపూర్ మండలాల్లోని 37 గిరిజన గ్రామాలను ఆదికర్మ యోగి అభియాన్ మిషన్ కింద ఎంపిక చేసినట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ప్రతిష్టాత్మకమైన సుపరిపాలనకు 17 శాఖల సమన్వయంతో ప్రతి పౌరునికి ప్రభుత్వ పథకాలు అందేలా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ నెల 8, 9, 10 తేదీల్లో డిస్ట్రిక్ ప్రాసెస్ ల్యాబ్ గా ఎంపిక చేసిన సిబ్బందికి కార్యక్రమ అమలుపై 15 అంశాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అవగాహన పొందిన సిబ్బంది గిరిజన ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనకు చేపట్టబడిన ఈ పథకాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ విజయవంతం చేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుపరిపాలన, సేవల్లో పారదర్శకంగా ఉండాలన్న లక్ష్యంతో చేపట్టారని తెలిపారు. అర్హులకు సంక్షేమ పథకాలు అమలయ్యేలా పనిచేయటమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యామని అన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, ఈ కార్యక్రమం ద్వారా గిరిజనుల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. అన్ని శాఖల సిబ్బంది ఆదికర్మ యోగి మిషన్ పై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని, ఏదేని సమస్య వస్తే ఇది నా శాఖకు సంబంధించినది కాదన్న ధోరణిలో వ్యవహరించొద్దని ఆయన సూచించారు. ఏదైనా సమస్య ఒక శాఖ దృష్టికి వచ్చినట్లయితే ఆ శాఖ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. వచ్చిన ప్రజల సమస్యలను సులభంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవటమే మన ముందున్నటువంటి ప్రధాన కర్తవ్యమనిఆయన పేర్కొన్నారు. ఈ మూడు రోజుల అవగాహన కార్యక్రమంలో సమగ్ర కార్యాచరణ తయారుచేసి అన్ని గ్రామ పంచాయతీల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమాల అమలు ద్వారా గ్రామస్థాయిలో మంచి ఫలితాలు రావాలని ఆయన పేర్కొన్నారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డిఆర్డిఓ బాలక్రిష్ణ, డీఈఓ రాజేందర్, మిషన్ భగీరథ ఈఈ శ్వేత, మహిళా సంక్షేమ అధికారి మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మాలలకు జరిగిన అన్యాయాన్ని ఖండిస్తూ, నిరసన

## -వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్రె రమేష్

**వర్ధన్నపేట/సెప్టెంబర్8(జర్నలిస్ట్ వార్త):** మాలలకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ని మాల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ముట్టడించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్రె రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన, రాష్ట్రం లోని 119 నియోజకవర్గాలలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పిలుపు మేరకు ఎమ్మెల్యే ల కార్యాలయాల ముట్టడిలో భాగంగా షెడ్యూల్ క్యాస్ట్ సబ్ క్లాసిఫికేషన్ లో భాగంగా మాల కూలాన్ని రెండవ మూడవ గ్రూప్ లో చేర్చి, మాలలకు తీరని అన్యాయం చేసిందని, అట్టి రిజర్వేషన్ లోని రోస్టర్ సిస్టం లో మాలలను రోస్టర్ పాయింట్ 22 లో చేర్చి తీరని అన్యాయం చేసిందని, గొర్రె రమేష్ అన్నారు. వెంటనే రోస్టర్ పాయింట్ లోని టాప్ టెన్ లో చేర్చి రెండు రోస్టర్ పాయింట్ వచ్చే విదంగా పున సమీక్షించాలని. డిమాండ్ చేశారు. అంబేద్కర్ సెంటర్ నుంచి భారీ ఎత్తున ర్యాలీ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వరకు ర్యాలీ చేసి క్యాంప్ ఆఫీస్ ముట్టడి చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి మాల సోదరులు సోదరి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ త%శీ%పుల రాజ్ కుమార్, హన్మకొండ యూత్ అధ్యక్షుడు గరిగే అనిల్, మహిళా వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఒగ్గుల మాధవి,జిల్లా సలహా కార్యదర్శి బెజ్జం పాపారావు, ఐనవోలు మండల అధ్యక్షుడు అంకుష్ రవి కుమార్,మండల ప్రధాన కార్యదర్శి పోచంపల్లి కుమార్ స్వామి,మండల ఆర్గనైజర్ ఎనమల్ల సాయిబాబా,దమ్మన్నపేట మహిళా అధ్యక్షురాలు ఉబ్బని మాధవి,దమ్మన్నపేట గ్రామ ప్రధాన కార్యదర్శి పోచంపల్లి రాజు, ఆర్గనైజర్ ఒగ్గుల రఘు, కుల పెద్దలు బలిజ వెంకటయ్య,సాకి యాకుపాషా,యాదాల జగపతి,ఉసిల్ల మహేందర్, మగ్గం రామచంద్ర బంధువు,ఉప్పమ్మ గొర్రె ఉపేంద్ర,బెజ్జం ఉప్పలమ్మ, పోచంపల్లి ఎల్లమ్మ, భీమన్న పిచ్చమ్మ,బెజ్జం పూలమ్మ, రెడ్డి మల్ల లక్ష్మి,యూత్ మామిడి వెంకటేష్, ఎనమల్ల విజేందర్ రెడ్డి,మల్ల అజయ్ పోచంపల్లి ప్రవీణ్,కారు బన్నీ,మెల్ల ప్రదీప్ కుమార్,అక్క పెల్లి క్రాంతి కుమార్, అక్క పెల్లి శివ, బందు ఎల్ల స్వామి,తదితరులుపాల్గొన్నవారు.









# నిరుపేద విద్యార్థి చదువుకు అండగా వ్యాక్ ఫౌండేషన్

## వ్యాక్ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ, బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ

**వరంగల్ బ్యూరో /సెప్టెంబర్8(జర్నలిస్ట్ వార్త):** నిరుపేద విద్యార్థుల చదువులకు వ్యాక్ ఫౌండేషన్ ద్వారా చేయూతనిచ్చి వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేస్తున్నట్లు వ్యాక్ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ, బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ తెలిపారు.సోమవారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని 35 వ డివిజన్ మైసయ్య నగర్ పేద కుటుంబానికి చెందిన కొంగ అరుష్, తండ్రి రాజు విద్యార్థికి వ్యాక్ ఫౌండేషన్ ద్వారా రూ. 10వేల చెక్కును వ్యాక్ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ, బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా



వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ గత పదిహేడు సంవత్సరాలనుండి మా ఫౌండేషన్ పలు సామజిక సేవ కార్యక్రమాలలో పాల్గొంటు పేదప్రజలకు భరోసా ఇస్తూ అండగా ఉంటున్నామని, భవిష్యత్తులో కూడా సామజిక సేవలో, పేదప్రజలకు అండగా మా ఫౌండేషన్ ఉంటుందని పేర్కొన్నారు.వ్యాక్ ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థుల చదువుకు ముందుకు రావడం గొప్ప విషయమని,విద్యార్థికి ఆర్థిక సహాయం అందించడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో డా. వన్నాలతో పాటు బిజెపి వరంగల్ తూర్పు నియోజకవర్గం ఐటీ అండ్ సోషల్ మీడియా కన్వీనర్ ఇనుముల అరుణ్, శివనగర్, కాశిబుగ్గ మండలం ఎండీ రఫీ, అపురూప రజనీష్, శివనగర్ మండల ప్రధానకార్యదర్శి వైట్ల గణేష్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ శానిటేషన్ తో సత్తుపల్లి పట్టణం లో పారిశుధ్య పనులు

**సత్తుపల్లి/సెప్టెంబర్8(జర్నలిస్ట్ వార్త):** 100రోజుల ప్రత్యేక కార్యాచరణ లో భాగంగా రూ.10 లక్షల నిధులతో సత్తుపల్లి పట్టణం లో ఉన్న 23 వార్డులలో దాదాపు 90%పనులు పూర్తి చేశామని మున్సిపల్ కమిషనర్ కొండ్రా నరసింహ తెలిపారు. పట్టణం లో 2వార్డు లో సోమవారం



అకస్మికంగా పర్యటించి జరుగుచున్న పనులను పరిశీలించి వార్డు ఆఫీసర్ లకు పలు సూచనలు చేశారు.డ్రైనేజీలు, ఇళ్ల మధ్య ఖాళీ ప్రదేశాలు లో ఉన్న పిచ్చి మొక్కలు తొలగింపు , డ్రైనేజీలు లో ఉన్న సిల్ట్ తొలిగించి ,పిచ్చి, గడ్డి మొక్కలు పెరిగిన చోట కలుపు మందు స్ప్రే చేసి, బ్లీచింగ్ చల్లాలని సిబ్బంది కి తెలిపారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి





**వర్ధన్నపేట/సెప్టెంబర్8(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట మండలం,దమ్మన పేట గ్రామంలోని సీనియర్ కార్యకర్త గడ్డం వెంకటేష్ కుమార్తె గడ్డం.కృష్ణవేణి(21) గార్లు అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి.దయాకర్ రావు కార్యకర్తలతో దమన్నపేట గ్రామానికి చేరుకొని భౌతిక దేహాన్ని సందర్శించి ఆ కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తూల్ల.కుమారస్వామి,వైస్ ఎంపీపీ చొప్పరి.సోమయ్య,మాజీ ఎంపీపీ బిక్షపతి,నల్లబెల్లి ఎంపిటిసి దుగ్యాల.మాధవరావు,సీనియర్ నాయకులు సిల్వర్ కుమార స్వామి, యాదవ్ తుమ్మల యాకయ్య,గ్రామ నాయకులు గడ్డం రాజు,గడ్డం శ్రవణ్ కుమార్,ఎర్ర సోమయ్య,ఎర్ర రాజు, గడ్డం ఆనందం, ప్రభాకర్,గ్రామ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# శివాలయానికి దీపాంతలు అందజేత





**గణపురం/సెప్టెంబర్8(జర్నలిస్ట్ వార్త):** గణపురం మండల కేంద్రంలోని శ్రీ నాగ లింగేశ్వర స్వామి రెడ్డి గుడి దేవాలయని చంద్రగ్రహణం సందర్భంగా మూసి వేయడం జరిగింది. తిరిగి సోమవారం ఉదయం 6 గంటలకు తెరిచిన అర్చకులు కొలనుపాక భద్రమయ్య సంప్రోక్షణ పూజ జరిపించి స్వామివారికి అభిషేకం చేయడం జరిగింది అదేవిధంగా పూజా కార్యక్రమానికి గణపురం మండల కేంద్రానికి చెందిన దూలం శ్రీదేవి. కుమార్ గౌడ్. దంపతులు స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి స్వామివారికి 2.500 ?రూపాయలు తో నిత్య దీపారాధన చేసే దీపాంతలను ఆలయ అర్చకునికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు రావుల సురేష్ తదితర భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్‌లు తక్షణమే పెంచాలి

## ఛలో కలెక్టరేట్ కార్యక్రమం సక్సెస్ - వేయిల సంఖ్యలో హాజరైన వికలాంగులు.

## ఏకశిల పార్కు వద్ద నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ









**వరంగల్ బ్యూరో/సెప్టెంబర్8(జర్నలిస్ట్ వార్త):** మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఛలో కలెక్టరేట్ పిలుపులో ఏకశిల పార్కు వద్ద నుండి ర్యాలీ నిర్వహించి వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకొని వి హెచ్ పి ఎస్, ఏం ఆర్ పి ఎస్, చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సి పి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో సోమవారం పెద్ద ఎత్తున ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా కట్ల రాజశేఖర్ మాదిగ ఏంమార్పియస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం తక్షణమే వికలాంగులకు 6000 రూపాయలను పెంచాలని అలాగే వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత బీడీ కార్మికుల పెన్షన్లు 4000 రూపాయలకు పెంచాలని అలాగే ఇప్పటికే దరఖాస్తు చేసుకొని ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన పెన్షన్ లు మంజూరి చేయాలని డిమాండ్ చేశారు.

ధర్నా నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్ సత్య శారదకి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వంగూరి ఆనందరావు మాదిగ ఏంమ్ ఎస్ స్పీ జాతీయ నాయకులు, వరంగల్ జిల్లా ఇన్చార్జి, ఏం ఎస్ స్పీ జాతీయ నాయకులు వేల్పుల సూరన్న మున్నూరు కాపు, ఏం ఎస్ పి వరంగల్ జిల్లా అధ్యక్షులు కళ్లేపెల్లి ప్రణయ్ దీప్ మాదిగ, ఏం ఆర్ పి ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ, వి హెచ్ పి ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బాబు రాజు యాదవ్, ఏం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి మాసాని గోపాల్ మాదిగ, ఏం ఆర్ పి ఎస్ వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు గోలి సుధాకర్ మాదిగ, ఏం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ధర్మన్న మాదిగ, గంగారపు మల్లన్న మాదిగ, ఏం ఎస్ ఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు చింతం సిద్దు మాదిగ,వి హెచ్ పి ఎస్ తూర్పు ఇన్చార్జి చంద్రశేఖర్, ఏం ఆర్ పి ఎస్ జిల్లా సీనియర్ నాయకులు చిన్నపెల్లి రవి మాదిగ, ఏం ఆర్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఇనుముల పూర్ణయ్య మాదిగ, ఏం ఆర్ పి ఎస్ నర్సంపేట టౌన్ అధ్యక్షులు కొల్కనూరి నిరంజన్ మాదిగ,బిర్రు హైమావతి ఏం ఎస్ పి మహిళా నాయకులు గుంపుల మాలతి,వివిధ మండలాల ఏం ఆర్ పి ఎస్, ఏం ఎస్ పి నాయకులు వికలాంగులు పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో యూరియా సమస్యకు చెక్

## నడ్డాతో మాట్లాడిన సిఎం చంద్రబాబు

## ఉల్లిని సకాలంలో కొనేగోలు చేయాలని ఆదేశం

## అధికారులతో సమీక్షించిన చంద్రబాబు

**అమరావతి ?సెప్టెంబర్ 8(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో యూరియా సమస్య లేకుండా చూడాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మొత్తం 80,503 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు- అధికారులు ఆయనకు వివరించారు. యూరియా సరఫరా, ఉల్లి కొనుగోళ్లు, ఆర్టీజీఎస్, తురకపాలెంలో ప్రజల ఆరోగ్య పరిస్థితిపై చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. పది రోజుల్లో 23,592 మెట్రిక్ టన్నుల యూరియా రాబోతున్నట్లు- అధికారులు సీఎంకు తెలిపారు. యూరియా బ్లాక్ మార్కెటింగ్‌పై కఠిన చర్యలు
తీసుకోవాలని సీఎం అన్నారు. ఎరువుల కేటాయింపుపై కేంద్రమంత్రి నడ్డాతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. కాకినాడకు వచ్చే నౌకలో 7 రేక్‌ల యూరియా ఏపీకి ఇవ్వాలని సీఎం కోరారు. అందుకు నడ్డా సానుకూలంగా స్పందించారు. కేంద్రమంత్రి జేపీ నడ్డాకు చంద్రబాబు నాయుడు ఫోన్ చేశారు.. రాష్ట్రంలో యూరియా సరఫరాపై సమీక్ష నిర్వహించిన సీఎం.. సమావేశం మధ్యలోనే జేపీ నడ్డాకు ఫోన చేశారు.. కాకినాడ తీరానికి వచ్చే నౌకలో 7 వేగన్లు.. ఏపీకి కేటాయించాలని కోరారు.. దీనిపై సానుకూలంగా స్పందించారట నడ్డా.. ఇక, దీంతో, రాష్ట్రానికి 17,293 మెట్రిక్ టన్నుల యూరియాను కాకినాడ పోర్టులో దిగుమతికి జీవో జారీ చేసింది కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్రంలో అత్యవసరంగా యూరియా కోసం ఎదురు చూస్తున్న జిల్లాలకు యుద్ధప్రాతిపదికన యూరియాను పంపాలని అధికారులను ఆదేశించారు మంత్రి అచ్చెన్నాయుడు.. రైతులకు ఎక్కడా యూరియా సమస్య లేకుండా చూడాలని స్పష్టం చేశారు..

ఇక, రాష్ట్రంలో ప్రస్తుతం 80,503 మెట్రిక్ టన్నుల ఎరువుల నిల్వ ఉందని మంత్రి అచ్చెన్నాయుడికి తెలిపారు అధికారులు.. యూరియాను బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు అచ్చెన్నాయుడు.. ఎరువుల కేటాయింపు అంశంపై కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో ఫోన్‌లో సీఎం చంద్రబాబు మాట్లాడటం వలనే రాష్ట్రానికి యూరియా కేటాయింపు జరిగిందన్నారు.. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి రైతులకు ఎరువులపై భరోసా ఇవ్వాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు.. మరోవైపు, రబీ సీజన్ కు కేంద్రం 9.3 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను రాష్ట్రానికి కేటాయించిందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు మంత్రి అచ్చెన్నాయుడు.రబీ సీజన్‌లో యూరియా పంపిణీకి ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించాలని సీఎం అన్నారు. క్షేత్ర స్థాయికి వెళ్లి ఎరువులపై రైతులకు భరోసా ఇవ్వాలని కోరారు. కర్నూలు మార్కెట్‌లో ఉల్లి కొనుగోళ్లు, మద్దతు ధరపై సమీక్ష నిర్వహించిన చంద్రబాబు.. క్వింటా ఉల్లి ధర రూ.1,200కు తగ్గకుండా చూడాలని స్పష్టం చేశారు. ఒకవేళ తగ్గితే.. మిగిలిన డబ్బును ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు.

# వాహన కొనుగోలు దారులకు దసరా బొనాంజా

## జీఎస్టీ తగ్గించడంతో ఆగిపోయిన క్రయవిక్రయాలు -దసరా నాటికి కొత్త వాహనాల కోసం ఎదురు చూపు

**ముంబై, : సెప్టెంబర్ 8(జర్నలిస్ట్ వార్త):** అధిక ధరలతో ఆందోళన చెందుతున్న సామాన్యులకు కేంద్రం సవరించిన జీఎస్టీ భారం ఊరట కలిగిస్తుంది. కొత్తగా జీఎస్టీ మూడు స్లాబులుగా విభజించారు. పాత విధానంలో ఉన్న 12శాతం, 28శాతం స్లాబులను పూర్తిగా తీసివేస్తూ.. 5శాతం, 18శాతంతో పాటు విలాసవంతమైన వాటిపై 10శాతం జీఎస్టీని చేర్చుతూ కొత్త సంస్కరణలకు కేంద్రం తీసుకువచ్చింది. దీంతో వాహనరంగంలో మార్పులు కానరానున్నాయి. ప్రధానంగా అనేక రకాల వాహనాల ధరలు భారీగా తగ్గనున్నట్లు ఆటో మొబైల్ రంగ విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. నిత్యావసర వస్తులపై పన్నుల భారాన్ని భారీగా తగ్గించింది. ప్రధానంగా హెయిర్ ఆయిల్ షాంపులు, నెయ్యి, చీజ్, నామ్కిన్లు, వంట పాత్రలు, తదితర వాటిపై ఉన్న 12శాతం, 18శాతం జీఎస్టీని తగ్గించి 5శాతం జీఎస్టీ స్లాబులో చేర్చారు. అలాగే ఆరోగ్య జీవిత బీమాలపై గతంలో 18శాతం ఉన్న జీఎస్టీని పూర్తిగా తొలిగించి జీరో జీఎస్టీగా మార్చటం కూడా ప్రజలకు ఊరట కలిగించేవే. అలాగే ఆరోగ్యానికి సంబంధించిన దయాగ్నస్టిక్ కిట్లు-, గ్లూకోమీటర్లు కళ్లద్దాలు కూడా జీరో జీఎస్టీ పరిధిలోకి రావటం మధ్య తరగతి ప్రజలకు భారీ ఊరటగా చెబుతున్నారు. అలాగే విద్యకు సంబంధించిన మ్యాప్‌లు, పుస్తకాలు, క్రేయాన్‌లు, ఎరేజర్‌లు తదితర విద్య, విద్యార్థులకు సంబంధించిన వాటిపై గతంలో ఉన్న 5శాతం 12 శాతం జీఎస్టీని పూర్తిగా తొలగించి, జీరో జీఎస్టీ పరిధిలోకి తీసుకుని రావటం పేద విద్యార్థులకు ఊరట కలిగించే అంశం. ఇక వీటితోపాటు- అనేక ఎలక్ట్రిక్రల్ ఉత్పత్తులతో పాటు- ఇతర నిత్యావసర వస్తువులపై జారీగా జీఎస్టీ తగ్గింపులు చేస్తుండటంతో 22వ తేదీ కోసం కొనుగోళుదారులు ఎదురు చూస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్త జీఎస్టీ టారిఫ్‌లను ప్రకటించటంతో వాహనరంగ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ నెల 22వ తేదీ నుంచి అనేక వస్తువులు, వాహనాలపై జీఎస్టీ భారం భారీగా తగ్గుతుండటంతో ప్రజలు ఎంతమేరకు తగ్గుతాయో అని ఎదురు చూస్తున్నారు. కొనుగోళ్లను మరో రెండు వారాలు వాయిదా వేసుకుంటున్నారు. రానున్నది దసరా సీజన్ కావడంతో వాహనాలు కొనుగోలు చేయడం



ఆనవాయితీ. అయితే దసరాకు కొనే వాళ్లంతా కొత్త బుకింగ్‌లు వాయిదా వేసుకున్నారు. 22 తరవాతనే వారు ప్లాన్ చేసుకుంటున్నారు. సెకండ్ హ్యాండ్ వాహనాల కొనుగోలుపై కూడా ప్రభావం కనపడనుంది. వీటితోపాటు- వ్యవసాయరంగానికి సంబంధించిన ట్రాక్టర్లు, పురుగు మందులు, నీటిపారుదల శాఖకు సంబంధించిన మోటార్లు, విద్యకు సంబంధించిన పుస్తకాలు, ఇతర వాటిపై కూడా జీఎస్టీ తగ్గింపు ప్రభావం ఉండనుంది. ఈ క్రమంలో 22వ తేదీ వరకు కొనుగోళ్లు నెమ్మదించే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. దీంతో ప్రస్తుత కొనుగోళ్లు తగ్గి మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపనుంది. దసరాకు పది రోజుల ముందు సెప్టెంబరు 22వ తేదీ నుంచే తగ్గించిన కొత్త జీఎస్టీ అమల్లోకి వస్తుందని కేంద్రం ప్రకటించింది. ప్రధానంగా జీఎస్టీల తగ్గింపు ప్రభావం వాహన మార్కెట్‌పై తీవ్రంగా కనిపించనుంది. సెప్టెంబరు 3న కొత్త జీఎస్టీ శ్లాబులను ప్రకటించటంతో వాహనాలు కొనుగోలు చేయాలనుకునేవారు ఆలోచనలో పడ్డారు. కొత్త జీఎస్టీలో 28శాతం నుంచి 18శాతానికి వాహనాలపై జీఎస్టీని తగ్గించారు. 10శాతం జీఎస్టీ తగ్గుతుండటంతో వాహనాలు కొనుగోలు చేసేవారు మరో రెండువారాలు నిరీక్షించేందుకు సిద్ధమయ్యారు. మధ్యతరగతి ప్రజలు అధికంగా వినియోగించే 350 సీసీలోపు బైకులపై జీఎస్టీని ప్రభుత్వం 28శాతం నుంచి 18శాతానికి తగ్గించింది. పదిశాతం జీఎస్టీ తగ్గుదలతో భారీగా ధరల్లో మార్పు కనిపిస్తుంది. అలాగే 100 సీసీ, అపై సామర్థం ఉన్న బైకుల ధర రూ.1 లక్షకు పైగా ఉన్నాయి. ఇక ఇటీ-వల ఎక్కువ క్రేజీ ఉన్న ఎలక్ట్రిక్రల్ బైక్‌ల ధర రూ.30 వేల నుంచి రూ.లక్షకుపైగా ఉన్నాయి. వీటిపై కూడా 10శాతం జీఎస్టీ తగ్గుదల ఉంది. ఈ లెక్కన ద్విచక్రవాహనాలపై కనిష్టంగా రూ. 6 వేల నుంచి గరిష్టంగా సుమారు రూ.12.50 కోట్ల వరకు ధరలు తగ్గనున్నాయి. దీంతో ప్రతీనెల బైకులపై గరిష్టంగా సుమారు రూ 12.50కోట్ల వరకు వినియోగదారులకు పన్ను తగ్గింపుతో లబ్దిచేకూరే అవకాశం ఉంది. అలాగే డీజిల్, పెట్రోల్, ఎలక్ట్రిక్రల్ కార్లపై కూడా జీఎస్టీ ప్రభావం తీవ్రంగానే ఉంది. కార్లపై కూడా 28శాతం జీఎస్టీని 18శాతానికి తగ్గించారు. 10శాతం జీఎస్టీ తగ్గుదలతో కార్లపై కనిష్ఠంగా రూ.90వేల నుంచి రూ.1.50లక్షల వరకు ధరలు తగ్గనున్నాయి. ఈ లెక్కన కార్లపై నెలకు రూ. 6 కోట్లు- నుంచి రూ.15కోట్ల వరకు జీఎస్టీ తగ్గింపుతో కొనుగోలుదారులకు లబ్ధిచేకూరే అవకాశం ఉందని అంచనా. మొత్తంగా జీఎస్టీ తగ్గింపుతో ప్రతిఏటా బైకులు, కార్ల కొనుగోళ్లపై సుమారుగా రూ.100 కోట్ల నుంచి రూ.150 కోట్ల వరకు వినియోగదారులపై జీఎస్టీ భారం తగ్గనుంది. కేంద్రం ప్రకటనతో ప్రస్తుతం షోరూముల్లో బుకింగ్‌లు భారీగా తగ్గిపోయాయని నిర్వాహకులు పేర్కొంటున్నారు. వాహనాలు కొనుగోలు చేయాలనుకునే వారు మరో రెండు వారాలు ఆగితే తగ్గింపు ధర లభిస్తుందనే ఆశతో ఉన్నారు. అయితే వాహనాలు కొనుగోలుదారులను ఆకర్షించేందుకు షోరూమ్ నిర్వాహకులు కొత్త ఆఫర్లను ప్రకటిస్తున్నారు. ముందుస్తుగా బుకింగ్ చేసుకుని 22వ తేదీ తర్వాతే డెలివరీ చేసుకోవచ్చునని ప్రకటిస్తున్నారు.

కొన్ని కంపెనీలు 22వ తేదీ నాటికి వర్తించే జీఎస్టీనే తీసుకుంటామని హామీ ఇస్తున్నారు.మరోవైపు సెకండ్ హ్యాండ్ వాహనాలపై కూడా జీఎస్టీ తగ్గింపు తీవ్ర ప్రభావం చూపనుంది. ట్రాక్టర్లతో వ్యవసాయ సంబంధిత యంత్రాలపై భారీగా తగ్గింపులు రానున్నాయి. దీంతో పాటు- పురుగుల మందులపై కూడా జీఎస్టీని 5శాతానికి కుదించారు. దీంతో రైతులకు పురుగుల మందులపై భారీగా లబ్ధిచేకూరనుంది.

# ఘనంగా పాస్టర్ సుమన్ అన్నపూర్ణల పెళ్లి రోజు వేడుకలు...







**వర్ధన్నపేట/సెప్టెంబర్8(జర్నలిస్ట్ వార్త):**
పాస్టర్ సుమన్ అన్నపూర్ణ ల పెళ్లి రోజు వేడుకలు సోమవారం నల్లబెల్లి గ్రామంలో ఎక్లేషియా సీయోను ప్రార్ధన మందిరం, దగ్గలోని తమ ఇంటి ఆవరనంలో అంగరంగ వైభావంగా పాస్టర్ సంఘం నాయకులు, స్థానిక సంగస్తుల ఆధ్వర్యంలో వైభవంగ నిర్వహించారు.

ఈ సందర్బంగా సంఘ పేదలు, సంఘస్తులు వారి ఆణుబవాలను పంచుకొన్నారు. గత పదమూడు సంవత్సరాలనుండి వారు చేస్తున్న సేవను గుర్తు చేశారు. నూతనంగా కొత్త ఆత్మలకోసం తన ప్రయాసం వ్యర్థం కాదని తాను దేవునిరాజ్జ విస్తీనాకాసం చేస్తున్న ప్రయత్నం సఫలికృతం మవుతుందని తెలిపారు. గడిచిపోయిన తన వైవహిక జీవితంలో దేవుడు తోడుగా ఉనందునే తాను చేస్తున్న ప్రతిపని విజయందిశగా పయనించిందాన్నారు. దేవుని ఆత్మగలిగిన సేవకుడు మాసంఘానికి దొరకడం మా అదృష్టం మని వివరించారు. సంగపెద్ద భాస్కర్ మాట్లాడుతూ మా ఆత్మీయ తండ్రి తల్లి డింగ్ అనివసరి సంగస్తుల తో జరుపుకోవడం సంతోషం గా ఉందన్నారు. ఈ సందర్బంగా .కేకు కట్ చేసి స్వీట్ మిఠాయి పంపిణి చెయ్యడం జరిగిందన్నారు. మానస మాట్లాడుతూ పాస్టర్ సంఘ అభివృద్ధి కోసం చేస్తున్న ప్రతి విషంలో డోవుడు తోడుగా ఉన్నాడని తాను ఈ లాంటి పెళ్లి రోజు వేడుకలు మరెన్నో జరుపకోవాలన్నారు. స్వరూప మాట్లాడుతూ ఆత్మీయ సేవకు ఈ సంఘానికి ఉన్నందుకు దేవుని వందనాలు చెల్లిస్తునామాని ఈ వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకొన్నారు. రజిత మాట్లాడుతూ తాను దేవున్ని ఎరగక మునుపు లోకరీతిలో పాటలు పడేవాణ్ణి దేవున్ని తెలుసుకొన్నాక పాస్టర్ సుమన్ కుటుంబం తో అనుబందం బలపడి క్రీస్తు మార్గం లో నడుచుకోవడం జరుగుతుందన్నారు. పాస్టర్ అమ్మ పాస్టర్ అయ్యలు ఈ లాంటి పెళ్లి రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వేడుకొన్నారు. అనంతరం పాస్టర్ సుమన్ మాట్లాడుతూ తన జీవితం కష్టాల కొలిమిలోనుండి వచ్చిందన్నారు. చిన్నతనం నుండి దేవుని యెడల భయభక్తులతో జీవించడం తో దేవుని సేవా చెయ్యాలనే పిలుపు ఉందని పాస్టర్స్, ద్వారా తన ప్రార్ధన ద్వారా బయలు పరిచ్చారని తెలిపారు. భయంకరమైన అనారోగ్యంతో ఉన్నటప్పుడు దేవుడే స్వస్థత అనుగ్రహించడని సంఘానికి వివరించారు. ఒక్కరి ఇద్దరితో ప్రారంభించిన సేవా నేడు 100 దకు ఉన్నా సంఘగా చేశారాన్నారు.ప్రతి ఒక్కరు క్రీస్తు మార్గంలో నడిచేవుడంగా ఉండేందుకు దేవున్ని వేడుకోవాలని తెలిపారు. మనుషలను, రాజులను, అధికారులను నమ్ముకొనుటకంటే దేవున్ని నమ్ముకొంటే మంచిదాన్నారు.యేసుక్రీస్తు మార్గం సత్యమైన మార్గమని ఆ మార్గం లో నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంల్లో బిర్రు సౌజన్య, బిర్రు భాస్కర్, జన్ను కుమార్ మానస,స్వరూప బాబు,



కేక్ తినిపిస్తున్న సంగపేద్ద పూలమ్మ



పాస్టర్ సుమన్ అన్నపూర్ణ లకు కేక్ తినిపిస్తున్న సంఘ పెద్ద ఏలీయా శరమ్మ



దంపతులకు స్వీట్ తినిపిస్తున్న కృష్ణ వేణి, చంటి చక్కని లు



పాస్టర్ దంపతులకు కేక్ పెడుతున్న (పి డి) మానస కుమార్



ఫాదర్ లకు కేక్ పెడుతున్నా సంఘ పెద్ద స్వరూప బాబు, వ్యూహిత



ఫాదర్ సుమన్ దంపతులకు కేక్ తినిపిస్తున్నా (క్లర్క్ )సౌజన్య, పూలమ్మ



స్వీట్ తినిపిస్తున్న జాయ్ చంటి లు



ఫాదర్ సుమన్ లకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలుపుతున్న (ఏ ఓ) భాస్కర్







కేక్ తినిపిస్తున్నా సంఘ పెద్ద రజిత, వారి కుమారుడు వర్షిత్